కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి

- 'హైడ్రా' పేరుతో ఇళ్లు కూల్చొద్దు
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నయీంనగర్, ఆగస్టు 25 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే ప్రత్యక్షయుద్ధం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయం లో ఆయన మాట్లాడారు. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి మారే ఎమ్మెల్యేల పదవిని తక్షణమే రద్దు చేసే విధానం తీసుకురావాలన్నారు. నియోజకవర్గ ప్రజలను మోసం చేసినందుకు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఇప్పటికీ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, గ్రామ పంచాయితీలతో పాటు అనేక బిల్లులు చెల్లించలేదని, వెంటనే చెల్లించి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కోరారు. సాకులు చెప్పకుండా అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 11 నుంచి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, బాలమల్లేశ్, సభ్యులు విజయ సారథి, కర్రె భిక్షపతి, రవి, కరుణాకర్, శ్రీనివాస్, అశోక్, స్టాలిన్, సదాలక్ష్మి పాల్గొన్నారు.

సహాయ కార్యదర్శిగా శ్రీనివాసరావు

సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, బాలమల్లేశ్ ఎన్నికయ్యారు. మూడు రోజుల పాటు హనుమకొండలో జరిగిన సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో వీరిని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గానికి ఆహ్వానితులుగా జిల్లా కార్యదర్శి భిక్షపతి ఎన్నికయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ఆటోడ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తాడు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గుడిమల్ల రవికుమార్

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 25 : వెయ్యి కోట్లతో ఆటోడ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తాడు, జాక్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గుడిమల్ల రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఆటో డ్రైవర్స్ జాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ల సమస్యల సాధనకు రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 6 లక్షల మంది ఆటోడ్రైవర్లు గడిచిన 8 నెలలుగా మహాలక్ష్మి పథకం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆటోడ్రైవర్లకు ప్రతి ఏటా రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆటోడ్రైవర్‌కు జీవిత బీమా చేయాలన్నారు. ఆటోలపై ట్రాఫిక్ పెనాల్టీలను నిలిపివేయాలన్నారు. అనంతరం పలు తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో జాక్ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, ఐఎఫ్‌టీయూ అనుబంధ సంఘం మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉయ్యాల ప్రవీణ్, బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ హబీబ్, జాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల కుమార్, శానబోయిన రాజ్‌కుమార్, మోడెం విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్స్ సమావేశంలో మాట్లాడుతున్న గుడిమల్ల రవికుమార్

మహిపాల్ చారికి జాతీయ అవార్డు

పరకాల, ఆగస్టు 25 : పరకాల విలీన గ్రామమైన రాజీపేటకు చెందిన కడివెండి మహిపాల్‌చారికి జాతీయ అవార్డు దక్కింది. ఢిల్లీలో కేంద్ర మంత్రులు కిరణ్ రిజీజు, రాజీవ్ చంద్రశేఖర్ చేతులమీదుగా టైమ్స్ నౌ అమేజింగ్ ఇండియన్స్-2024 అవార్డును అందుకున్నారు. వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించేందుకు పలు ఆవిష్కరణలు చేసినందుకు ఈ అవార్డు అందుకున్నారు. మినీ కల్టివేటర్ ఎక్కువ ప్రాచుర్యం పొందగా, దేశంలోని పలు రాష్ట్రాల రైతులకు దీన్ని సరఫరా చేస్తున్నాడు. ఇటీవల ఎలక్ట్రిక్ మినీట్రాలీని రూపొందించి వినియోగిస్తున్నాడు.

అవార్డు స్వీకరిస్తున్న మహిపాల్‌చారి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను.
Cell: 8121225656, 8885558638.
NTW-320314

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996

TO-LET

★3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.
NT-331671

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఆత్మకూరు : బోనాలతో పోచమ్మ ఆలయానికి వస్తున్న మహిళలు

భీమదేవరపల్లి : ముల్కనూరులో పోచమ్మ బోనాలతో మహిళలు

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి

- భావితరాలకు అందించాలి
- మచిలీబజార్ పోచమ్మ ఆలయాన్ని సందర్శించిన దాస్యం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 25 : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ముందుతరాలకు తీసుకెళ్లాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మచిలీబజార్ పోచమ్మ ఆలయంలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, భరత్‌కుమార్, అరవింద్, బంటి, సుశీల్, కొడిపాక దేవమ్మ, వెంకన్న, మాజీ కార్పొరేటర్ కానుగంటి శేఖర్ పాల్గొన్నారు.

మచిలీబజార్ పోచమ్మ బోనాల పండుగలో దాస్యం వినయ్‌భాస్కర్

పరకాల/ఆత్మకూరు/భీమదేవరపల్లి/హసన్‌పర్తి: మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు శ్రావణ మాస బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా పెద్ద సంఖ్యలో ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించుకున్నారు. ఆత్మకూరు, భీమదేవరపల్లి మండలాల్లో మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ ర్యాలీగా పోచమ్మ దేవాలయానికి చేరుకున్నారు. దేవతకు నైవేద్యం సమర్పించారు.

దేశ భవిష్యత్తుకు యువత పాటుపడాలి

ముల్కనూరు సహకార సంఘం అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

భీమదేవరపల్లి, ఆగస్టు 25: దేశ భవిష్యత్తుకు యువత పాటుపడాలని ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ప్రధాన కార్యాలయంలో సాంకేతిక కోర్సులు చదువుతున్న సభ్యుల పిల్లలకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి వరి ధాన్యం పండించే రైతులు ఈ దేశానికి అన్నపూర్ణ అనే విషయాన్ని మరిచిపోవద్దన్నారు. సాంకేతిక కోర్సు లు అభ్యసిస్తున్న విద్యార్థులు వాటిలో ప్రత్యేక నైపు ణ్యం సాధించాలన్నారు. ఎంతటి చదువులు చదివినా, ఎంత పెద్ద ఉద్యోగాలు చేసినా తాను పుట్టి పెరిగిన గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. సాంకేతిక కోర్సులు చదువుతున్న సభ్యుల పిల్లలను ఆదుకోవాలనే దృక్పథంతో 2018లో ప్రోత్సాహకాల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. మెడిసిన్, డెంటల్ విద్యార్థులకు రూ.20వేలు, ఇంజినీరింగ్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చర్, హార్టికల్చర్, నర్సింగ్ విద్యార్థులకు రూ.15వేలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. 82మందికి రూ.1,01,43,500 పంపిణీ చేసినట్లు తెలిపారు. సంఘ ఉపాధ్యక్షుడు కడారి ఆదాం, డైరెక్టర్లు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్‌రెడ్డి, అంబాల రాములు, గజ్జి వీరయ్య, బేల కనుకమ్మ, కంది రవీందర్‌రెడ్డి, ఈర్ల మూగయ్య, కర్రె మహేందర్, మండ శ్రీనివాస్, చవ్వాల బుచ్చయ్య, గుగులోత్ బాషు, బొల్లపల్లి వీరన్న, సంఘ జీఎం మారుపాటి రాంరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న ముల్కనూరు సహకార సంఘం అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి

కేయూలో బీపీ మండల్‌కు నివాళి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 25: కాకతీ య విశ్వవిద్యాలయ బీసీ సెల్, మహాత్మా జ్యోతిరావు పూలే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సెల్ ఆధ్వర్యంలో కేయూలో బీపీ మండల్ 106వ జయంతి నిర్వహించారు. బీపీ మండల్ చిత్రపటానికి రిజిస్ట్రార్ మల్లారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, విలువలకు కట్టుబడిన వ్యక్తి బీపీ మండల్ అన్నారు. వాసుదేవారెడ్డి, యూనివర్సిటీ ఇంజినీర్ పొన్నాల రామయ్య, కోలా శంకర్, తేజావత్ జావేర్, విశ్రాంత ఆచార్యులు రవీందర్, సుధాకర్ పాల్గొన్నారు.

బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి

టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ

కేయూ కేంద్ర గ్రంథాలయం, విశ్వవిద్యాలయంలోని ఇతర ప్రాంతాల్లో టాయిలెట్లు, వాష్ రూమ్‌లు, రెస్ట్‌రూమ్‌ల నిర్మాణ పనులకు రిజిస్ట్రార్ మల్లారెడ్డి భూమిపూజ చేశారు. యూనివర్సిటీలో మొత్తం 10 టాయిలెట్ బ్లాకులు ఒక్కొక్కటి రూ.10.50లక్షలతో నిర్మిస్తున్నామని, యూనివర్సిటీ లైబ్రరీలో 3, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో 2, స్పోర్ట్స్ బోర్డులో 2, లేడీస్ హాస్టల్‌లో 1, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో 2 చొప్పున అలాగే ప్రతి బ్లాక్‌లో వాష్ బేషిన్ ఏర్పాటు చేస్తున్నామని, 6 నెలల్లో నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులో తెస్తామని అభివృద్ధి అధికారి వాసుదేవారెడ్డి వెల్లడించారు. ఇజాక్ ప్రభాకర్, రవిశంకర్ పాల్గొన్నారు.

మూడో కన్ను.. 'నేల'చూపు..

పనిచేయని సీసీ కెమెరాలు

శాయంపేట, ఆగస్టు25 : మూడో కన్ను.. 'నేల'చూపు చూస్తోంది. నేరా ల నియంత్రణకు కీలకంగా మారుతున్న సీసీ కెమెరాలు కీలకమైన ప్రాంతా ల్లో పని చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో ఏదైనా ఘటనలు జరిగితే నిందితులను గుర్తించడం కష్టంగా మారనున్నది. శాయంపేట బస్టాండ్ సెంటర్‌లోని సీసీ కెమెరాలు కొంత కాలంగా పనిచేయడం లేదని స్థానికులు చెప్పారు. మాందారిపేట హైవేపై నాలుగు దిక్కులు, పలు గ్రామాల పరిధిలోనూ పోలీసులు గతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రకృతి విపత్తులు, వైర్లు తెగిపోవడం, ఇతరత్రా కారణాలతో ప్రస్తుతం పనిచేయడం లేదు. దీనిపై ఎస్సై ప్రమోద్‌కుమార్ వివరణ కోరగా శాయంపేట సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలను కొంతకాలం క్రితం నేనే బాగు చేయించాను. వానలకు తీగలు దెబ్బతిన్నట్లు చెప్పారు. త్వరలోనే సీసీ కెమెరాలకు మరమ్మతు చేయిస్తానన్నారు.

బస్టాండ్ సెంటర్‌లో పనిచేయని సీసీ కెమెరాలు

జిల్లా సగటు వర్షపాతం 13.7మిల్లీమీటర్లు

హనుమకొండ, ఆగస్టు 25 : జిల్లాలో ఆదివారం వరకు 13.7మిల్లీమీటర్ల వర్షపాతనం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా నడికూడ మండలంలో 37.7మిల్లీమీటర్లు, అత్యల్పంగా హనుమకొండ మండలంలో 1.9 మిల్లీమీటర్లుగా నమోదైంది. భీమదేవరపల్లి మండలంలో 17.9 మిల్లీమీటర్లు, వేలేరులో 5.8, ఎల్కతుర్తిలో 17.1, కమలాపూర్‌లో 34.3, హసన్‌పర్తిలో 9.3, ధర్మసాగర్‌లో 5.1, కాజీపేటలో 9.7, ఐనవోలులో 3.7, పరకాలలో 21.2, దామెరలో 9.4, ఆత్మకూరులో 8.6, శాయంపేటలో 10.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ

పరకాల, ఆగస్టు 25 : అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేంలో ఆయన మాట్లాడుతూ.. కొన్ని సాంకేతిక కారణాల వల్ల అర్హత ఉన్న కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారు సరైన ధ్రువీకరణ పత్రాలతో వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లాలన్నారు. మరి కొన్ని రోజుల్లో అర్హులందరికీ రుణమాఫీ అవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి

దామెర, ఆగస్టు 25 : మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నట్లు ఏపీవో శారద ఆదివారం తెలిపారు. ప్రతి జీపీలో 25 ఇంకుడుగుంతలను నిర్మిస్తామన్నారు. ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఇంకుడుగుంతలను నిర్మించుకునేందుకు అవసరమైన డబ్బులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

ఎల్కతుర్తి, ఆగస్టు 25 : రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్సై గోదారి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గతంలో తెలిసో, తెలియకో తప్పులు చేసి రౌడీషీటర్లుగా ఉన్నారని, ఇక నుంచి ప్రవర్తన మార్చుకుని ప్రజలతో సఖ్యతగా ఉండాలని హితవు పలికారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ విటల్ ఉన్నారు.

అద్దంకి నాగేశ్వర్‌రావుకు డాక్టరేట్

ఐనవోలు, ఆగస్టు 25 : ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు గౌరవ డాక్టరేట్ వరించింది. సాంస్కృతిక సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దైవజ్ఞశర్మ నాగేశ్వర్‌రావుకు డాక్టరేట్ బిరుదును అందజేశారు. అధ్యాత్మిక రంగంలో విశేషంగా సేవలు అందిస్తున్నందుకు డాక్టరేట్ బిరుదుతో సత్కరిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాచవరం గౌరీశంకర్ తెలిపారు.

డాక్టరేట్ అందుకుంటున్న అద్దంకి నాగేశ్వర్‌రావు

ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

శాయంపేట, ఆగస్టు 25 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో జరిగిన రూ.4కోట్ల పనులపై సామాజిక తనిఖీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో రూ.4కోట్ల ఉపాధి పనులు జరిగాయి. చెరువుల్లో పూడికతీత, ఫీల్డ్, ఫీడర్ చానల్స్, కాల్వల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. నిధుల ఖర్చుపై స్టేట్ రిసోర్స్ పర్సన్స్, 10 మంది డీఆర్‌పీ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఆదివారం కాట్రపల్లి, గోవిందాపూర్, తహారాపూర్, వసంతాపూర్, మైలారం, పెద్దకోడెపాక, కొప్పుల, శాయంపేటలో తనిఖీలు చేశారు. గోవిందాపూర్‌లో మామిడి ప్లాంటేషన్‌ను పరిశీలించారు. ఆయిల్‌పామ్ తోటలను చూసి రికార్డు చేశారు. వచ్చే నెల 4న నివేదికను బహిర్గతం చేయనున్నారు.

విద్యుత్తు ప్రమాదాల నివారణపై అవగాహన

హనుమకొండ, ఆగస్టు 25 : టీజీ ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని హనుమకొండ సర్కిల్‌లో ప్రమాదాల నివారణకు సిబ్బందికి అవగాహన కల్పించడంతోపాటు సేఫ్టీపరికరాలు అందజేస్తున్నట్లు సూపరింటెండెంటింగ్ ఇంజినీర్ వెంకటరమణ తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులందరూ (సెక్షన్ ఇన్‌చార్జి) రోజూ 15 నిమిషాలు పనికి ముందు భద్రతా చర్యల గురించి సిబ్బందితో చర్చించాలన్నారు. ఫోన్ ద్వారా లైన్ క్లియర్ ఇవ్వడాన్ని నిరోధించాలని తెలిపా రు. ఫీల్డ్ సిబ్బందికి అన్ని భద్రతా పరికరాలను అందుబాటులో ఉంచి తప్పకుండా వినియోగించేటట్లు చేయాలన్నారు. మెయింటెనెన్స్, అవుట్ వర్క్ జరుగుతున్నచోట సెక్షన్ ఆఫీసర్, ఏడీఈ తనిఖీ చేయాలని, భద్రతా ప్రక్రియలో ఏదైనా ఉల్లంఘన ఉన్నట్లు గుర్తిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. డివిజనల్ ఇంజినీర్, టెక్నికల్, సర్కిల్ ఆఫీస్ నోడల్ సేఫ్టీ ఆఫీసర్, ఓఅండ్ఎం సిబ్బంది భద్రతా నిబంధనలకు లోబడి పనిచేస్తున్నారో లేదో చూడాలన్నారు. సిబ్బందికి హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్, సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

ఆత్మకూరు/దామెర, ఆగస్టు 25 : మనస్తాపానికి గురై యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ సంతోశ్ కథనం ప్రకారం.. దామెర మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన ఊరుగొండ ప్రేమ్‌కుమార్ (27), ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండేవాడు. 2020 సంవత్సరంలో భూపాలపల్లి జిల్లాకు చెందిన గజ్జెల శ్రావణితో అతడికి వివాహం జరిగింది. ఇద్దరు మధ్య మనస్పర్థలు రావడంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. కాగా, ఈ నెల 13వ తేదీన ఇద్దరికీ విడాకులు కాగా, జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి ఉరేసుకున్నాడు. తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రేమ్‌కుమార్ (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

దామెర : వరంగల్-భూపాలపట్నం జాతీయ రహదారిపై దామెర శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి (35)అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగింది. ఎస్సై కొంక అశోక్ ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీహర్ష స్కూల్ ఎదురుగా ఉన్న రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి చామనఛాయ రంగు, టీ-షర్ట్ ధరించి ఉన్నాడన్నారు. చుట్టుపక్కల వారిని విచారించగా ఆ వ్యక్తి మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాంతానికి చెందినవాడని చెప్పారని ఎస్సై తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలిసిన వారు 8712685228, 8712685020, 87126 85226 సంప్రదించాలని సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్‌యాదవ్

ఎల్కతుర్తి, ఆగస్టు 25 : జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని దామెర గ్రామానికి చెందిన మంతుర్తి శ్రీకాంత్‌యాదవ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బట్టి శ్యామ్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాంత్ బీసీల హక్కుల కోసం కొన్నేళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించి జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు శ్రీకాంత్‌ను నియమించామన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేశ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు నాయిని సరస్వతి, జగ్గి రాజ్‌కుమార్, చిరంజీవికి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

పునరావాస కేంద్రాలకు నిరాశ్రయుల తరలింపు

వరంగల్, ఆగస్టు 25 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్, హనుమకొండలో రోడ్డుపై జీవిస్తున్న వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించినట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. సీడీఎంఏ ఆదేశాల మేరకు మెప్మా, గ్రేటర్ అధికారులు రాత్రి సమయంలో వరంగల్ రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, పోస్టాఫీసు సెంటర్లలో 18 మంది నిరాశ్రయులను గుర్తించి క్రిస్టియన్ కాలనీలోని పట్టణ నిరాశ్రయుల పునరావాస కేంద్రానికి తరలించామన్నారు. హనుమకొండ బస్‌స్టేషన్, హనుమకొండ చౌరస్తా ప్రాంతాల్లో 12 మందిని గుర్తించి పలివేల్పులలోని పునరావాస కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా టౌన్ ప్రాజెక్టు అధికారి కోలా రాజేశ్ కుమార్, మెప్మా టీఎంసీ రమేశ్ పాల్గొన్నారు.

వరంగల్ రైల్వే స్టేషన్‌లో నిరాశ్రయులను గుర్తిస్తున్న మెప్మా సిబ్బంది

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్

శాయంపేట, ఆగస్టు 25 : ప్రతి వాహనదారుడు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని పరకాల ఏసీపీ కిశోర్ కుమార్ అన్నారు. మండలంలోని మాందారిపేట, కొత్తగట్టుసింగారం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని సీఐ రంజిత్‌రావుతో కలిసి ఏసీపీ ఆదివారం సందర్శించారు. రహదారిపై ఉన్న గుంతలను పరిశీలించారు. క్రషర్ల నుంచి డస్ట్‌ను తెప్పించి గుంతలను పూడ్చివేయించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రహదారిపై పూర్తి స్థాయిలో గుంతలను పూడ్చివేయించాలని కోరుతూ సంబంధిత అధికారులకు లేఖ పంపినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డు రాజు పాల్గొన్నారు.

హైవేపై గుంతలను పరిశీలిస్తున్న ఏసీపీ కిశోర్‌కుమార్

పట్టుకున్న మొరం దొంగల పాలేనా?

- 13రోజుల క్రితం 50 టిప్పర్ల మొరం పట్టివేత
- ఇప్పటివరకు వేలం వేయని అధికారులు
- రోజుకింత తరిగిపోతున్న మొరం

ఐనవోలు, ఆగస్టు 25 : మండల కేంద్రంలోని 132/33 కేవీ సబ్ స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ భూమి నుంచి ఈ నెల 13న అక్రమంగా తరలిస్తున్న 50 టిప్పర్ల మొరాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కానీ పోలీసులు, రెవెన్యూ అధికారులు మొరాన్ని అక్కడే వదిలేడయంతో దొంగ చేతికి తాళం ఇచ్చినట్లు మారింది. అక్రమార్కులు రాత్రికి రాత్రే పట్టుకున్న మొరం నుంచి సుమారు సగం కన్నా ఎక్కువగా తరలించారు. ఇప్పటి వరకు తహసీల్దార్ ఆధ్వర్యంలో మొరం వేలం జరుగకపోవడంతో అధికారులే దొంగలకు తాళం ఇచ్చిన చందగా మారిందని మండల వాసులు గుసగులాడుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనల మేరకు తహసీల్దార్ వేలం వేసి ప్రభుత్వ ఖజానాకు నిధులను సమాకూర్చాలని మండల వాసులు కోర